© THE LARGEST CIRCULATED TELUGU MONTHLY
స్వాతి ©
సచిత్ర మాసపత్రిక









# జూలై 2017 సంచిక విశేషాలు

## స్పెషల్ ఫీచర్స్

» **పవర్‌ఫుల్ ఫ్రూట్స్ :** పండ్లకు ఎంత పవరో?! మీకు తెలుసా! పండ్లు మనకు శక్తిని, పోషకాలను రెండింటినీ అందించే గొప్ప వనరులు. ప్రతిరోజూ పండ్లు తింటే మన శరీరానికి ఎన్నో విధాల లాభం కలుగుతుంది. మరి అలాంటి పౌష్టికాహారం, చక్కని ఆరోగ్యాన్ని అందించే పవర్‌ఫుల్ ఫ్రూట్స్ వివరాల గురించి తెలుసుకుందామా?!

» **సుందర సముద్రతీరం :** భారతదేశపు సుందర బీచ్‌లలో ఒకటి వర్కాల. అందుకే పర్యాటకులు ఈ బీచ్ సందర్శనకు ఆసక్తి చూపుతారు. పరశురామ క్షేత్రంలో భాగమైన వర్కాలలో రెండువేల సంవత్సరాలక్రితం నాటి జనార్ధనస్వామి మందిర దర్శనం ఇక్కడి విశేషం.

» **పరిశుభ్ర పర్యాటక ప్రాంతాలు :** స్వచ్ఛభారత్ నిర్మాణంలో పాలుపంచుకుని పేరు పొందిన పర్యాటక ప్రదేశాలు కొన్ని వున్నాయి. అటువంటివాటిని చూడటం, పిల్లలకు చూపటం ద్వారా తమ సొంత పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో తమ పాత్రగురించి తెలుసుకో గలుగుతారు. అలాంటి స్వచ్ఛ పర్యాటక ప్రాంతాలలో మైసూరు, గోకర్ణం, పుదుచ్చేరి, చండీఘర్, భువనేశ్వర్, గాంధీనగర్, గ్యాంగ్‌టక్, మలైన్నాంగ్, స్పితి,లాండూర్ మొదలైనవాటిని దర్శించి తీరాల్సిందే!!! ఆ విశేషాలేమిటో ఈ వ్యాసం చదివి తెలుసుకుందాం.

» **మణిబంధ చీరలు :** ఒడిషా రాష్ట్ర ప్రత్యేక చేనేతలు 'మణిబంధ చీరలు'. వీటిని 'ఇకత్' చీరలు అని కూడా అంటారు. 'మణిబంధ' అనేది చేనేత గ్రామం. పూరీజగన్నాథునికి సమర్పించే వస్త్రాలు ఇక్కడి చేనేత వస్త్రాలే. బౌద్ధకాలానికి చెందిన అద్దకాలు ఈ చీరెలమీద ప్రత్యేకం. అంతటి ఈ గొప్ప చీరెలు లేడీస్ స్పెషల్‌గా ఈ మాసం అందిస్తున్నాం!!!

» **కళ్ళు చెదిరే కలెక్షన్లు :** మూడు తరాల వ్యక్తుల కళాత్మక దృష్టికి అద్దంపడుతుంది హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం. మీర్ యూసఫ్‌ఖాన్ కుటుంబంలోని వ్యక్తి సేకరించిన కళాత్మక కలెక్షన్ల సముదాయంతో కూడిన ఈ మ్యూజియం విశేషాలు ఈ ఫీచర్‌లో చదివి తెలుసుకుందాం!!!

» **గంగా దసరా :** గంగా దసరా పండుగను గంగానది తీరాల్లో దేశవ్యాప్తంగా జరుపుకున్నప్పటికీ ఉత్తరాఖండ్‌లోని 'గంగోత్రి'లో ఉత్తమ అనుభవాలు ఎదురవుతాయి. భారతదేశ నలుమూలల నుంచి భక్తులను గంగా దసరా విశేషంగా ఆకర్షిస్తుంది.

ఈ రోజున హైందవ భక్తులు పవిత్ర నదికి ప్రార్థనలు చేస్తారు. ఇటువంటి ప్రార్థనలు, పూజలు, సంప్రదాయాలు అనుసరించడంవల్ల తమ పాపాలన్నీ కడిగేసుకున్నట్లు అవుతుందని విశ్వసిస్తారు. మరి ఆ విశేషాలేంటో తెలుసుకుందామా.

# కథలు

✦ ఆద్యంతమూ వాస్తవికతకు దర్పణం పట్టే ఇతివృత్తాలతో మనసును కదిలించే మనసైన కథలు.

# శీర్షికలు

✦ **గంటల పంచాంగం :** నెలలో ఎన్ని రోజులున్నాయో అన్ని రోజుల్లోనూ తిథి, వారం, వర్జ్యం, నక్షత్రం, రాహుకాలంతో పాటు ఆయా రోజులలో ఎప్పటినుండి ఎప్పటివరకు మంచి సమయమో చెప్పే 'గంటల పంచాంగం'.

✦ **ఈ నెల విడుదలలు :** ప్రతి నెలా కొత్తగా మార్కెట్లో విడుదలయ్యే కథా సంపుటాలు, కవితా సంపుటాలు, నవలా సంపుటాలు గురించిన సమగ్రమైన సమాచారం.

✦ **సాహితీ సదస్సులు :** ఊరూ వాడా జరిగే సాహితీ సభలు, సమావేశాలే కాదు, జాతీయ అంతర్జాతీయస్థాయిలో జరిగే సాహితీ వేదికలు, సాహితీ సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి తెలియజేసే ఓ ఫోటో సెషన్.

✦ **మాసఫలం :** ఈ నెల మీ తారాబలం, గ్రహబలం వివరిస్తూ, ఈ నెలలోని మీ ఆర్థికస్థితిగతులు ఎలా ఉంటాయో తెలియజేస్తూ, ఏవి చేయాలో, ఏవి చేయకూడదో, ఎప్పుడు చేయాలో, ఎలా చేయాలో ఈ నెలలో మీరు ఎలా మెలగాలో, ఎవరిని మీరు ఆరాధిస్తే ప్రతికూలతలు తొలగి విజయాలు లభిస్తాయో సమగ్రంగా తెలియజేసే పన్నెండురాసుల బంగారుఫలం మీ 'మాసఫలం'.

✦ **ఈ నెల ప్రశ్న :** నాలుగు దశాబ్దాలుగా స్వాతి సచిత్ర మాసపత్రిక నిర్వహిస్తున్న హాస్య వ్యంగ్యచమత్కారమైన 'ఈ నెల ప్రశ్న' పాఠకుల పాలిట ఓ గోల్డ్ క్వశ్చన్.

✦ **అనుబంధ నవల :** స్వాతి పాఠకులకు అత్యంత ప్రియమైనది జీవిత బంధమంత మధురమైనది నాలుగు దశాబ్దాలుగా స్వాతితో పాటు, నెలనెలా అందిస్తున్న 'అనుబంధ నవల'. స్వాతి కొని చదివేవారింట ఓ మినీ గ్రంథాలయం ఈ 'అనుబంధ నవలా ప్రక్రియ'.

ఇంకా ప్రతి పేజీలోనూ ఇచ్చే సూక్తులతోపాటు పాఠకుల మెదడుకు పదునుపెట్టి మేధోవివేకాన్ని కలిగించే అక్షరకేళి,సాహిత్యపర్వం, కుడి ఎడమైతే, చెప్పుకోండి చూద్దాం, చెప్పగలవా! క్విజ్‌లు, మరియూ కడుపుబ్బ నవ్విస్తూనే మిమ్మల్ని ఆలోచింపజేసే కార్టూన్లు, చిట్‌చాట్ కబుర్లు, వింతలు విడ్డూరాలు, విజ్ఞాన, వినోద, వికాస విశేషాల సమాహారం స్వాతి సచిత్ర మాసపత్రిక.

# చదివేది చదివించేది
# చదవాలని అనిపించేది

## THE LARGEST CIRCULATED TELUGU MONTHLY